
RNI : APTEL/2021/80255

# గరుడ ధాత్రి

GARUDA DHATRI DAILY తెలుగు దిన పత్రిక

GARUDA TELUGU NEWS

పబ్లిషర్ తిరుపతి సంపుటి :05 సంచిక : 282 పేజీలు :08 సోమవారం అక్టోబర్ 20 2025



# దోహా చర్చలు సఫలం..

## పాక్-ఆఫ్ఘనిస్థాన్ మధ్య కాల్పుల విరమణ

**-పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం**

**- ఖతార్ మధ్యవర్తిత్వంతో దోహాలో ఫలించిన ఇరు దేశాల చర్చలు**

**- వారం రోజులుగా సరిహద్దుల్లో కొనసాగిన తీవ్ర ఘర్షణలకు ఫుల్ స్టాప్**

సరిహద్దుల్లో వారం రోజులుగా తీవ్ర ఉద్రిక్తతలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలు ఎట్టకేలకు శాంతి బాట పట్టాయి. ఇరు దేశాల మధ్య తక్షణ కాల్పుల విరమణకు ఒప్పందం కుదిరినట్లు ఖతార్ విదేశాంగ శాఖ ఈ తెల్లవారుజామున ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా డజన్ల కొద్దీ మరణాలకు, వందలాది మంది గాయపడటానికి కారణమైన సరిహద్దు ఘర్షణలకు తాత్కాలికంగా తెరపడినట్లయింది. ఖతార్ రాజధాని దోహాలో టర్కీ సహకారంతో జరిగిన ఈ చర్చల్లో ఇరు దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఆఫ్ఘనిస్థాన్ తరపున రక్షణ మంత్రి ముల్లా మహమ్మద్ యాఖూబ్, పాకిస్థాన్ తరఫున రక్షణ మంత్రి ఖవాజా ముహమ్మద్ ఆసిఫ్ ఈ చర్చలకు నాయకత్వం వహించారు. ఈ ఒప్పందం సక్రమంగా అమలయ్యేలా చూసేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని సమావేశాలు నిర్వహించనున్నట్లు ఖతార్ తెలిపింది. 2021లో ఆఫ్ఘనిస్థాన్‌లో తాలిబన్లు అధికారం చేపట్టిన తర్వాత ఇరు దేశాల మధ్య ఇంతటి తీవ్రస్థాయిలో ఘర్షణలు జరగడం ఇదే మొదటిసారి. ఆఫ్ఘనిస్థాన్ భూభాగం నుంచి తమ దేశంపై ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయని, వాటిని తక్షణమే అరికట్టాలని పాకిస్థాన్ డిమాండ్



చేయడంతో ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయితే, ఈ ఆరోపణలను తాలిబన్ ప్రభుత్వం ఖండించింది. పాకిస్థానే తమ దేశంలో అస్థిరత సృష్టించేందుకు ఐఎస్ సంబంధిత గ్రూపులకు మద్దతిస్తోందని ఎదురుదాడి చేసింది. సుమారు 2,600 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో శాంతిని నెలకొల్పేందుకు దోహాలో కుదిరిన ఈ ఒప్పందం కీలకమైన ముందడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు

## పరిశ్రమలకు ఏపీ ప్రభుత్వం

# దీపావళి కానుక

**పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాల కింద తొలి విడత నిధులు**

దీపావళి పర్వదినం సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని పారిశ్రామిక రంగానికి రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. పరిశ్రమలకు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలకు సంబంధించి తొలి విడతగా రూ. 1,500 కోట్లను విడుదల చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఈ పండుగ చీకటిపై వెలుగు సాధించే విజయానికి ప్రతీక అని, ఈ స్ఫూర్తితోనే పారిశ్రామిక ప్రగతికి బాటలు వేస్తున్నామని ఆయన తెలిపారు. ఆర్థికంగా అనేక సవాళ్లు ఎదురవుతున్నప్పటికీ, పారిశ్రామిక రంగానికి అండగా నిలబడాలన్న తమ నిబద్ధతలో వెనకడుగు వేసేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పెట్టుబడిదారులలో విశ్వాసాన్ని బలోపేతం చేసి, రాష్ట్రాన్ని వ్యాపారానికి, అభివృద్ధికి అత్యంత ప్రాధాన్య గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా సీఎం



చంద్రబాబు స్పందిస్తూ, “ఆశావహ దృక్పథమే పురోభివృద్ధికి చోదకశక్తి. ఈ నమ్మకంతోనే ఉజ్వల భవిష్యత్తు వైపు రాష్ట్రాన్ని నడిపించే మార్గాన్ని ప్రకాశవంతం చేస్తూనే ఉంటాం” అని పేర్కొన్నారు. పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందించడం ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయగలమని ప్రభుత్వం విశ్వాసం వ్యక్తం చేసింది. తాజా నిర్ణయంతో పారిశ్రామిక వర్గాల్లో నూతనోత్సాహం నెలకొంది



## తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు...

## - పవన్ కల్యాణ్

దీపావళి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పరోక్షంగా రాజకీయ ప్రత్యర్థులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ‘నయా నరకాసురులను’ ప్రజలు ప్రజాస్వామ్య యుద్ధంలో ఓడించారని, అయితే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు! దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండుగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండుగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ వస్తారు. తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను” అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు

## ఆస్ట్రేలియా కంపెనీలకు లోకేశ్ ఆహ్వానం..

# ఏపీలో పెట్టుబడులే లక్ష్యం!

**-సిడ్నీలో ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్‌తో మంత్రి లోకేశ్ భేటీ**

**- ఏపీని తమ స్టేట్ ఎంగేజ్‌మెంట్ అజెండాలో చేర్చాలని ఫోరమ్‌కు విజ్ఞప్తి**

**- రాష్ట్రంలోని కీలక ప్రాజెక్టుల్లో భాగస్వాములు కావాలని ఆస్ట్రేలియా కంపెనీలకు పిలుపు**

**- కృష్ణపట్నం, విశాఖ, అనంతపురం క్లస్టర్లలో పెట్టుబడులకు ఆహ్వానం**

**-నవంబర్‌లో జరిగే విశాఖ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని విజ్ఞప్తి**

**-ఇరు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేస్తున్నామని తెలిపిన ఫోరం డైరెక్టర్**



ఆంధ్రప్రదేశ్‌కు పెద్ద ఎత్తున ఆస్ట్రేలియా పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సిడ్నీలో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన ఆస్ట్రేలియా-ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ జోడి మెక్ కేతో కీలక సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆస్ట్రేలియా పారిశ్రామికవేత్తలను ఆయన ఆహ్వానించారు.

ఈ భేటీలో కీలక పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుతున్న ఆంధ్రప్రదేశ్‌ను తమ స్టేట్ ఎంగేజ్‌మెంట్ అజెండాలో చేర్చాలని లోకేశ్ ఫోరమ్‌ను కోరారు. ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా కలిసి నిర్వహించనున్న ‘ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్’ సమావేశానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఇంధనం, ఓడరేవులు, లాజిస్టిక్స్, డిజిటల్ వంటి కీలక రంగాల్లో ఉన్న అవకాశాలను ఆస్ట్రేలియాకు చెందిన ప్రముఖ సీఈవోలకు వివరించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని కోరారు.

ఇదే క్రమంలో నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న పార్టనర్‌షిప్ సమ్మిట్%-%2025కు ఫోరం నాయకత్వ బృందంతో సహా హాజరు కావాల్సిందిగా మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. తదుపరి సీఈవోల ఫోరం సెషన్‌లో ఏపీకి భాగస్వామ్యం కల్పించాలని, ఆ సమావేశంలో రాష్ట్రంలోని ప్రాధాన్యత రంగాలను ప్రదర్శిస్తామని ఆయన తెలిపారు. లోకేశ్ విజ్ఞప్తిపై స్పందించిన మెక్ కే ఫోరం కార్యకలాపాలను వివరించారు. ఇరు దేశాల ప్రధానుల చొరవతో 2012లో ఈ ఫోరం ప్రారంభమైందని, ఆర్థిక, వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడమే దీని లక్ష్యమని ఆమె తెలిపారు. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి రంగాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. సుమారు 48.4 బిలియన్ డాలర్ల వాణిజ్య భాగస్వామ్యానికి తమ ఫోరం మద్దతు ఇస్తోందని, విధానపరమైన సహకారం కోసం సీఐఐతో కలిసి పనిచేస్తున్నామని ఆమె వివరించారు.

## గురుకుల పాఠశాలల పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులకు

# ఏపీ హైకోర్టులో స్వల్ప ఊరట

ఆంధ్రప్రదేశ్‌లోని బాలయోగి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులకు ఏపీ హైకోర్టు స్వల్ప ఊరట కల్పించింది. ఈ ఉపాధ్యాయులను విధులనుంచి తొలగించరాదని, తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు వారికి ఉద్యోగాల్లో ఎటువంటి ఆటంకం కలిగించవద్దని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ న్యాపతి విజయ్ ఈ కేసును విచారించారు. సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి, గురుకుల విద్యా సంస్థల సొసైటీ కార్యదర్శి, వివిధ జిల్లాల కోఆర్డినేటర్లు, గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లకు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 17కి వాయిదా వేసింది.

వివిధ జిల్లాలకు చెందిన 24 మంది పార్ట్ టైమ్ ఉపాధ్యాయులు హైకోర్టును ఆశ్రయించారు. 2009 నుంచి నిరంతరంగా పనిచేస్తున్న తమ సేవలను ప్రభుత్వం క్రమబద్ధీకరించకపోవడమే కాకుండా, ఇటీవల విధులకు హాజరుకావద్దని అధికారులు మౌఖికంగా చెప్పారని వారు వాదించారు. తమ సర్వీసును గుర్తించి శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని పిటిషనర్లు కోరారు. పిటిషనర్ల తరఫున న్యాయవాది కర్రా మాధవి వాదనలు వినిపిస్తూ.. “హైకోర్టు ఇప్పటికే ఫిబ్రవరి 12న ప్రభుత్వం పిటిషనర్ల సేవలను క్రమబద్ధీకరించే అంశాన్ని పరిశీలించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. కానీ అధికారులు వాటిని పట్టించుకోలేదు. అంతేకాకుండా, విధులకు హాజరుకావొద్దని మౌఖిక ఆదేశాలు ఇవ్వడం చట్ట విరుద్ధం” అని తెలిపారు.

ఇక ప్రభుత్వ తరఫున స్టాండింగ్ కౌన్సెల్ రవికుమార్,



ప్రభుత్వ సహాయ న్యాయవాది వాదిస్తూ, “పార్ట్ టైమ్ టీచర్ల నియామకం కేవలం స్టాప్ గ్యాప్ అరేంజ్‌మెంట్ భాగంలో జరిగింది. కొనసాగించాలనే హక్కు పిటిషనర్లకు లేదు” అని పేర్కొన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. కోర్టు ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం, పిటిషనర్ల విధులకు ఎటువంటి ఆటంకం కలిగించరాదని తాత్కాలిక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 17కి వాయిదా వేసింది. ఈ తీర్పుతో గత 16 ఏళ్లుగా తాత్కాలికంగా పనిచేస్తున్న గురుకుల పార్ట్ టైమ్ ఉపాధ్యాయులకు కొంత ఊరట లభించింది.



## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా ఆయుధపూజ

రాము కుప్పం అక్టోబర్ 19 గరుడదాత్రి న్యూస్
మండల కేంద్రమైన రామకుప్పంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఐదుపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు మాట్లాడుతూ ప్రజలు అష్ట ఆరోగ్య ఐశ్వర్యాలతో కలకాలం సుఖంగా ఉండాలని కోరారు ముఖ్యంగా రాష్ట్రం సుభిక్షంగా ఉంటూ భగవంతుని ఆశీస్సులు అందరికీ కలగాలని వారు సూచించారు ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి మండల పార్టీ అధ్యక్షులు కార్యదర్శులు వెంకటరమణ నరసింహులు మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి ఆనంద్ రెడ్డి నేతలు పట్ట నారాయణ రామ్మూర్తి కృష్ణా నాయక్ రఘు విజయ్ కుమార్ రెడ్డి రామలింగారెడ్డి కామరాజు నాయక్ తో పాటు పలువురు ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలకు భగవద్గీత అందజేసిన..... మల్లె బాకం మునికృష్ణారెడ్డి



శ్రీకాళహస్తి అక్టోబర్,19 (గరుడ దాత్రీ న్యూస్): తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కుటుంబ సభ్యులతో శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి ఆదివారం ఇచ్చేశారు, స్వామి అమ్మవార్ల దర్శన అనంతరం శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దంపతులకు కలంకారి వస్త్రముతో సత్కరించి భగవద్గీతను అందజేశారు, ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత భగవద్గీతను అందుకొని ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు,

## నియోజకవర్గాల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### -మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు



శ్రీకాళహస్తి, అక్టోబర్ 19 (గరుడ దాత్రీ న్యూస్): తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులకు,మహిళలకు నరక చతుర్దశి, దీపావళి శు భాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు తెలియజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచెడుపై మనిషి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని జరుపుకుంటున్నామని తెలిపారు.వెలుగుల కాంతులతో ఈ పండుగ జరుపుకుంటారని,భవిష్యత్ తరాలకి వారికి హిందూ సాంప్రదాయ మూలాలను మరిచిపోకుండా రేపటి తరాల వారికి తెలియజేయాలని కోరారు.అయితే టపాకాయలు కాల్చే సమయం లో యువత, ప్రజలు తగు జాగ్రత్త లు పాటించాలని సూచించారు.



## ఉచిత రక్త వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి.

### - కుప్పం రూరల్ టిడిపి అధ్యక్షులు రాజగోపాల్.

కుప్పం,అక్టోబర్ 19 (గరుడ ధాత్రి న్యూస్): కుప్పం రూరల్ మండల పరిధిలోని ప్రజలు ఉచిత రక్త వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కుప్పం రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎన్ కొత్తపల్లి పంచాయతీ సచివాలయం వద్ద ఉచిత రక్త వైద్య శిబిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు అన్నారు. ప్రజల ఆరోగ్యం కు పెద్దపీట వేస్తున్నారన్నారు. రక్త వైద్య శిబిరంలో సుమారు 49 రకాల రక్త వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్య, నాయకులు వెంకటేష్ ,హైదర్ అలీ, నాగరాజు, విజయ్, కదిరప్ప, బాల కృష్ణ, మణి, బలరాం, సంతూరప్ప, గ్రామస్తులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛ దీపావళికి ప్రాధాన్యం ఇవ్వండి.

### - మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పిలుపు.

కుప్పం,అక్టోబర్ 19 (గరుడ ధాత్రి న్యూస్): కుప్పం మున్సిపల్ పరిధిలోని ప్రజలు స్వచ్ఛ దీపావళి నిర్వహించుకోవాలని కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కుప్పం మున్సిపల్ పరిధిలోని ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులకు ఆయన దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. స్వచ్ఛ కుప్పంలో స్వచ్ఛ దీపావళి నిర్వహించుకునేందుకు ప్రజలు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రజలు పాత దుస్తులకు బదులు కొత్త దుస్తులను పొందాలన్నారు. ప్యాకింగ్ లేని స్వీట్లు, డ్రై ఫ్రూట్ లను కొనుగోలు చేయవద్దని సూచించారు. చిన్న పార్టీలను చేసుకోవాలని, చెత్త ఉత్పత్తి చేయవద్దని విజ్ఞప్తి చేశారు. దీపావళికి సాధ్యమైనంత తక్కువగా క్రాకర్లను వాడాలన్నారు. పునర్ వినియోగించ దలిచిన అలంకార వస్తువులను మాత్రమే ఉపయోగించాలని కోరారు. ఇండ్ల వద్ద పిల్లలు కాకర్లు కాల్చేటప్పుడు పెద్దలు జాగ్రత్తగా చూసుకోవాలని ఆయన కోరారు.




## పరవళ్లు తొక్కుతున్న పాలారు నది.

### - శాంతిపురం వద్ద పరవళ్లు తొక్కుతున్న పాలారు నది.



కుప్పం, అక్టోబర్ 19 (గరుడ ధాత్రి న్యూస్): కుప్పం నియోజకవర్గంలో సుమారు 42 కిలోమీటర్లు ప్రవహించే పాలారు నది వర్షపు నీటితో పరవళ్ళు తొక్కుతోంది. శాంతిపురం మండల కేంద్రం సమీపంలో పాలారు చెక్ డ్యాం నుండి నీరు ప్రవహిస్తోంది. పజలంతా తరలి వెళ్లి ఈ దృశ్యాన్ని తిలకించి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సంవత్సరాలు తర్వాత పాలారు నదిలో నీరు ప్రవహించడం గమనార్హం. కర్ణాటకలోని నందికొండ ప్రాంతాలలో కురిసే వర్షాలకు బేతమంగళం చెరువు ద్వారా క్రింద ఉన్న పాలారు నది ప్రవహిస్తుంది. ఇటీవల కర్ణాటక ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు చెరువుల నుండి పాలారు నదికి నీరు చేరి ప్రవహిస్తోంది. ఒక ప్రక్కన శ్రీశైలం నుండి హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణమ్మ జలాలు కుప్పం నియోజకవర్గంలోని చెరువులు నిండుతూ వస్తున్నాయి. మరో ప్రక్కన కుప్పం నియోజకవర్గంలోని పాలారు నది నీటితో పరవళ్ళు తొక్కుతుండడంతో రైతులు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కుప్పం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై సుందరీ కరణ పనులు.


### - పర్యవేక్షించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు.



కుప్పం,అక్టోబర్ 19 (గరుడ ధాత్రి న్యూస్): కుప్పం పట్టణం పరిధిలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన సుందరీకరణ పనుల ప్రారంభానికి చర్యలు తీసుకుంటున్నారు. కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పనులు కొనసాగనున్నాయి. ఆదివారం ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన పేరుకుపోయిన చెత్తాచెదారాలను మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. దీపావళి పండుగ తర్వాత బ్రిడ్జి పైన సుందరీకరణ పనులను ప్రారంభించనున్నారు.

## జీఎస్టీ తగ్గింపు పై ఫోటోలకు పాలాభిషేకం

రామకుప్పం అక్టోబర్ 19 గరుడదాత్రి న్యూస్
జీఎస్టీ తగ్గింపు పై దేశ ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు మండలంలోని విజలాపురం గ్రామంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ఎటువంటి లాభాలు గురించి వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సులోచన గుర్రప్ప వైస్ ఎంపీపీ వెంకటరమణ గౌడు పంచాయతీ పార్టీ అధ్యక్షులు కుమార్ విసలాపురం యూనిట్ ఇన్చార్జి రామ్మూర్తి నీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాసులురెడ్డి ప్రొఫెసర్ శివప్రసాద్ ఎంపీటీసీ వేణుగోపాల గౌడు బూత్ కన్వీనర్ రవి నేతలు నారాయణదాసు జనార్ధన్ రెడ్డి విశ్వనాథరెడ్డి రాజేంద్రప్రసాద్ నారాయణప్ప సుబ్రహ్మణ్యం రమేష్ నాగరాజు రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## నిబంధనను ఉల్లంఘిస్తే శిక్ష తప్పదు-. ఎస్సై బ్రహ్మనాయుడు.



తిరుపతి జిల్లా. సులూరుపేట మండలం.19-10-25( గరుడ దాత్రి.) తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండల పరిధిలోని. కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన టపాసులు దుకాణమును ఎస్ఐ బ్రహ్మనాయుడు.సిబ్బందిఆదివారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. వ్యాపారస్తులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని. తగినైన జాగ్రత్తలు పాటించాలని ఇసుక నీరు అందుబాటులో ఉంచుకోవాలని. . ద్విచక్ర వాహనాలు దూరంగా పార్క్ చేయాలని. నిబంధనలు. అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై బ్రహ్మనాయుడు తెలియజేశారు.

## తెలుగువారు లేని దేశం ప్రపంచంలో లేదు.

### - సిడ్ని క్రికెట్ స్టేడియంలో తెలుగు వారితో మంత్రి లోకేష్.



కుప్పం,అక్టోబర్ 19 (గరుడ ధాత్రి న్యూస్):
ప్రపంచంలో తెలుగువారు లేని దేశమే లేదని ఆంధ్ర ప్రదేశ్ ఐటి, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సిడ్నీ క్రికెట్ స్టేడియంలో ఆదివారం తెలుగువారితో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆయన తెలుగు వారిని ఉద్దేశించి మాట్లాడారు. అమెరికా అయినా ఆస్ట్రేలియా అయినా తెలుగు వాళ్లకు సాటి లేదన్నారు. ఏ దేశమేగినా తెలుగు వారు ఉన్నారన్నారు. మీ జోషే వేరని, మీ మాస్ యాత్ర తిరుగులేని దని తెలుగు ప్రజల ఆనందోత్సవాల, కరతాల ధ్వనుల మధ్య నారా లోకేష్ అన్నారు.ఆస్ట్రేలియా - ఇండియా సీఈవో ఫోరం డైరెక్టర్ మెక్కే తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిడ్నీలో సమావేశమయ్యారు. మంత్రి మాట్లాడుతూ,ఏపీఈడీబీ, సీఐఐ, బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా సంయుక్తంగా నిర్వహించే ఆస్ట్రేలియా-ఏపీ సీఈవో రౌండ్ టేబుల్ సమావేశానికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలోని కృష్ణపట్నం, విశాఖపట్నం, అనంతపురం ఇండస్ట్రియల్ క్లస్టర్లలో ఆస్ట్రేలియన్ కంపెనీలు భాగస్వామ్యం వహించేలా సహకారం అందించాలని కోరారు. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహించే పార్టనర్ షిప్ సమ్మిట్ - 2025కు ఫోరం నాయకత్వ బృందంతో కలసి హాజరుకావాల్సిందిగా మంత్రి లోకేష్ ఆహ్వానించారు.

## ఆస్ట్రేలియాలో మంత్రి నారా లోకేష్‌కు అపూర్వ స్వాగతం.



కుప్పం,అక్టోబర్ 19 (గరుడ ధాత్రి న్యూస్): ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సిడ్నీ విమాత్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియా టిడిపి ప్రెసిడెంట్ విజయ్, వైస్ ప్రెసిడెంట్ సతీష్ ఆధ్వర్యంలో తెలుగు ప్రజలు లోకేష్ కు ఘనంగా స్వాగతం పలికారు. చేతిలో జెండాలు ఫ్లకార్డులను పట్టుకుని మంత్రి నారా లోకేష్ కు ఘనంగా స్వాగతం పలికారు.బ్రిస్బేన్, క్యాన్బెర్రా, అడిలైడ్, మెల్బోర్న్, న్యూజిలాండ్, న్యూకాసిల్ నుంచి వచ్చిన ఎన్ఆరలు స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

## మున్సిపల్ కార్మికులకు ఉచితంగా టపాకాయల పంపిణీ.

### -దాతృత్వం చాటుకున్న బీసీఎన్ చారిటబుల్ ట్రస్ట్.




కుప్పం,అక్టోబర్ 19 (గరుడ ధాత్రి న్యూస్): కుప్పం మున్సిపల్ పరిధిలోని కార్మికులకు బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా తపాకాయల బాక్సులను పంపిణీ చేశారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ఆదివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, బిసిఎన్ విద్యాసంస్థల అధినేత బీసీ నాగరాజ్, కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్ మరియు కార్యదర్శి ఎన్. సాగర్ రాజ్ సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బి.సి.ఎన్.చారిటబుల్ ట్రస్ట్ తరపున కుప్పం మునిసిపాలిటీ కార్మికులకు లక్ష రూపాయల విలువైన దీపావళి క్రాకర్స్ గిఫ్ట్ బాక్స్‌లు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం ద్వారా సమాజానికి సేవ చేస్తున్న మునిసిపల్ సిబ్బందికి ఆనందం పంచడం ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని బిసియన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ బీసీ నాగరాజు, డాక్టర్ సునీల్ రాజ్, డాక్టర్ సాగర్ రాజు లు పేర్కొన్నారు.

## తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.



కుప్పం,అక్టోబర్ 19 (గరుడ ధాత్రి న్యూస్): శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ విప్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సలహా మండలి పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం ఆయన కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలందరూ సంతోషంగా దీపావళి పండుగ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# పోలీసు అమరవీరుల కుటుంబాలకు అండగా ఉంటాం

## విధినిర్వహణలో వారు చేసిన త్యాగాలు, సేవలే ... పోలీసుశాఖను ఉన్నత స్థానంలో నిలిపాయి

### కడప అదనపు ఎస్.పి కె.ప్రకాష్ బాబు

బద్వేలు గరుడ దాత్రి ప్రతినిధి
విధినిర్వహణలో , అసాంఘిక శక్తుల చేతిలో మృతి చెందిన పోలీసు సిబ్బంది సంక్షేమ కోసం జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడు కృషి చేస్తుందని జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) కె.ప్రకాష్ బాబు అన్నారు.అక్టోబర్ 21 న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నేపథ్యంలో కడప జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు విధినిర్వహణలో మరణించిన పోలీసు కుటుంబ సభ్యులతో జిల్లా పోలీసు కార్యాలయం లోని మిని పోలీసు కాన్ఫెరెన్సు హాలులో అదనపు ఎస్పీ కె.ప్రకాష్ బాబు ఆదివారం సమావేశమయ్యారు. ప్రభుత్వం పరంగా అందాల్సిన సౌకర్యాలు (బెనిఫిట్స్), కుటుంబ స్థితి గతులు, బాగోగుల గురించి అడిగి తెలుసుకున్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అదనపు ఎస్పీకె.ప్రకాష్ బాబు మట్లాడుతూ ...
మృతి చెందిన పోలీసు కుటుంబాల సమస్యలను తెలుసుకోవడానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. కుటుంబ యోగక్షేమాలు అడిగి అమరవీరుల పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సిబ్బంది



సంక్షేమం కోసం అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని, పోలీసుశాఖ ఎల్లప్పుడు సహాయ, సహకారం అందిస్తుందన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి తనకు విన్నవించవచ్చుని, పరిశీలించి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య, ఏ.ఆర్ డి.ఎస్.పి నాగేశ్వర రావు



డి.పి.ఓ ఎ.ఓ వెంకట రమణ, సూపరింటెండెంట్ సురేష్, ఆర్.ఐలు శివరాముడు, శ్రీశైల రెడ్డి, టైటస్,సోమశేఖర్ నాయక్, ఆర్.ఎస్.ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, విధి నిర్వహణలో మరణించిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మండలప్రజలకు దీపావళి శుభాకాంక్షలు...

### -ఉన్నం వాసుదేవ నాయుడు,



తొట్టంబేడు అక్టోబర్ 19, గరుడ దాత్రీ న్యూస్) శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు రావెళ్ల మునిరాజనాయుడు దీపావళి శు భాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో కుటుంబ సభ్యులు సంతోషంగా పండగ జరుపుకోవాలని, ఈ సందర్భంగా వారు కోరుకున్నారు.

## మండలప్రజలకు, అధికారులకు ప్రజాప్రతినిధులకు దీపావళి శుభాకాంక్షలు...

### ఉన్నం వాసుదేవ నాయుడు,



తొట్టంబేడు అక్టోబర్ 19, గరుడ దాత్రీ న్యూస్) శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కార్యకర్తలకు, ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మండల ఎంపీపీ ఉన్నం నిర్మలమ్మ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఈ దీపావళి సందర్భంగా టపాకాయలు కాల్చేటప్పుడు తగు జాగ్రత్త లు పాటించి పండగ జరుపుకోవాలని, మండల ప్రజలకు తెలియజేశారు,


# బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి?

### తెలుగుదేశం పార్టీ ఐవిఆర్ సర్వేలో సూర్యనారాయణ రెడ్డికి భారీ మెజార్టీ

### మొదటి నుంచి తెలుగుదేశం పార్టీలోనే సూర్యనారాయణ రెడ్డి-సూర్యనారాయణ రెడ్డి బలమైన నేత

### ఆయన స్వగ్రామం బద్వేలు నియోజకవర్గం వేమలూరు

బద్వేలు గరుడ ధాత్రి ప్రతినిధి
బద్వేలు తెలుగుదేశం పార్టీ పగ్గాలు డిసిసిబి చైర్మన్
మంచూరు సూర్యనారాయణ రెడ్డికి అప్పగిస్తున్నట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తుంది బద్వేల్ నియోజకవర్గం వేమలూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి రాజకీయ రంగ ప్రవేశం తెలుగుదేశం పార్టీలోనే జరిగింది దాదాపు 35 సంవత్సరాలుగా ఆ పార్టీలోనే కొనసాగుతున్నారు ఎన్నో సేవా కార్యక్రమాలు ఆయన చేశారు ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడంలో ఆయన మొదటినుంచి క్రియశీల పాత్ర పోషిస్తున్నారు ఇది ఎవరు కాదని సత్యం ఇటువంటి వ్యక్తికి బద్వేలు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ పగ్గాలు అప్పగించాలని పార్టీ అధిష్టానం యోచిస్తుంది తెలుగుదేశం పార్టీలోనూ ఇదే చర్చ కొన్ని రోజులుగా జరుగుతుంది గడచిన ఐదు అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఓటమి చెందారు ఒకప్పుడు బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉండేది దివంగత మాజీ మంత్రి వీరారెడ్డి జీవించి ఉన్నంతకాలం బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీకి ఎదురు లేదు ఆయన చనిపోయిన తర్వాత ఆయన ఏకైక కూతురు విజయమ్మ ఉప ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించారు అదే తెలుగుదేశం పార్టీకి బద్వేల్ అసెంబ్లీలో చివరి విజయం ఆ తర్వాత జరిగిన ప్రతి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించలేకపోయారు ఇది కూడా పార్టీ అధిష్టానం గుర్తించింది బద్వేల్ అసెంబ్లీ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డి ఉన్నారు విజయమ్మ రితేష్ రెడ్డి బద్వేల్ నియోజకవర్గం లో పార్టీని నడిపిస్తూ ఉంటారు బద్వేల్ అసెంబ్లీ అంటేనే వీరారెడ్డి గుర్తుకొస్తారు 2001
ఎన్నికల ముందు వరకు బద్వేలు అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తూ వచ్చింది ఇప్పుడు నియోజవర్గం వైసీపీకి వన్ సైడ్ అయింది కేవలం తెలుగుదేశం పార్టీ తప్పిదాలు ముఖ్య నేతల కుల పిచ్చి అహంకారం కారణంగానే తెలుగుదేశం పార్టీ సాంప్రదాయ ఓట్లను పోగొట్టుకుంది అంతేగాక బద్వేలు తెలుగుదేశం పార్టీలో భజన బృందాల బెడద ఎక్కువగా ఉంది కనీసం 10 ఓట్లు కూడా పార్టీకి సంపాదించే లేని మినీ నాయకులు కొందరు ముఖ్య నాయకులను అంటిపెట్టుకొని తమ పనులు చూసుకుంటారు ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యం ఈ విషయాన్ని పార్టీ అధిష్టానం గుర్తించినట్లు సమాచారం ఇప్పుడు పార్టీ దిద్దుబాటు చర్యలు చేపట్టినట్లు సమాచారం ఇందులో భాగంగానే రితీష్ రెడ్డి సూర్యనారాయణ రెడ్డి పేర్లు ఐ వి ఆర్ సర్వే ద్వారా చేస్తున్నట్లు సమాచారం ఇందులో ఎక్కువ శాతం సూర్యనారాయణ రెడ్డి వైపు
మొగ్గు చూపినట్లు తెలిసింది జిల్లా పార్టీ వర్గాలు కూడా ఇదే విషయాన్ని చెబుతున్నాయి ఇంచార్జ్



మార్చకపోతే తెలుగుదేశం పార్టీ బద్వేలు అసెంబ్లీలో మరింత దెబ్బతినే ప్రమాదం ఉందని సూచనలతో కూడిన హెచ్చరికలు చేస్తున్నాయి

## మండలప్రజలకు దీపావళి శుభాకాంక్షలు...

### మండల వైయస్సార్సీపి అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం,



తొట్టంబేడు అక్టోబర్ 19, (గరుడ దాత్రీ న్యూస్): శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల ప్రజలకు,అధికారులు కు ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, మండల వైఎస్సార్సీపి అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్య దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులు సంతోషంగా దీపావళి పండగ జరుపుకోవాలని, టపాకాయలు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాల ని మండల ప్రజలకు సూచించారు,



## అంబేద్కర్ విగ్రహ స్థాపనకు భూమి పూజ



చౌడేపల్లి అక్టోబర్ 19 గరుడ దాత్రి న్యూస్
మండలంలోని పంచాయతీ కేంద్రం లబ్దిగంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాబ్ అంబేద్కర్ విగ్రహ స్థాపనకు భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి హాజరయ్యారు ఈ కార్యక్రమంలో ఇంకా చిత్తూరు మాజీ ఎంపీ ఏం రెడ్డప్ప ఐఎఫ్ఎస్సి రిటైర్డ్ అధికారిని గౌతమి హాజరై అంబేద్కర్ ఆశయాలైన కుల రహిత సమ సమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని కోరారు గ్రామంలో దళిత బహుజనులు ముందుకు వచ్చి అంబేద్కర్ విగ్రహ స్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బ్యాంకు రెడ్డప్ప మునుస్వామి చంద్రబాబు లాజర్ సర్పంచ్ కృష్ణారెడ్డి సుదర్శన్ రమేష్ గుండ్లూరు కృష్ణమూర్తి శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్య మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



చిత్తూరు, అక్టోబర్ 20 ( గరుడ ధాత్రి న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం పాలాభిషేకం జరిపారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు 3.640 (కరువు భత్యం) డి.ఏ. ను ప్రకటించిన సందర్భంగా నగరంలోని తపోవనం పాఠశాలలో చిత్తూరు జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి పాలాభిషేకం జరిపారు. కార్యక్రమంలో జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శి లు డాక్టర్ జయప్రకాష్ నాయుడు,చందనం రామయ్య, ఆర్థిక కార్యదర్శి బాబు రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు దేవకి తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి 10 గంటలకు కృష్ణాపురం జలాశయం గేట్లు ద్వారా నీరు విడుదల



: కార్వేటినగరం (గరుడ దాత్రి): కార్వేటి నగరం మండలం అమ్మపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న కృష్ణాపురం జలాశయం రిజర్వాయర్లు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీటిమట్టం పెరగడంతో రాత్రి 10 గంటలకు పైన గేట్లు ద్వారా నీటిని విడుదల చేస్తున్నట్లు జలవనరుల శాఖ అధికారి ఏ ఈ భాస్కర్ రాజు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేట్లు ఎత్తే సమయంలో పరిసర ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు ఇటు తమిళనాడు పోలీసులు ఆంధ్ర పోలీసులు సరిహద్దు వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ హనుమంతప్ప, ఎస్సై రమేష్ నాయక్ తెలిపారు.

## 3 గ్రామాలకు పోవు రహదారికి మరమ్మతులు చేపట్టిన ఎం.పి.పి.మొగసాల రెడెప్ప



బైరెడ్డిపల్లి గరుడదాత్రి అక్టోబర్18బైరెడ్డిపల్లి,మండలం లోని ఆలపల్లి,గ్రామపంచాయతీ పరిధిలోని,ఆలపల్లి, ముత్యాలపురం,మునిరాజుపురం,మూడు,గ్రామాలకు ఉన్న రహదారి దుస్థితి పై స్పందించిన వైసీపీ రాష్ట్ర ఎం.పి.పి.ల సంఘం అధ్యక్షుడు,బైరెడ్డిపల్లి మండలం ఎం.పి.పి.మొగసాల రెడ్డప్పసొంత,నిధులతో రోడ్డుకు మట్టి,తోలీ, ప్రజల,సౌకర్యార్థం రోడ్డు,బాగు చేయించినారు. దీనితో ప్రజలు,, సర్పంచ్ రమణా రెడ్డి,వైస్ ఎం.పి.పి. నారాయణస్వామి,హర్ష వ్యక్తం చేసి ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వన్ నేషన్ - వన్ ట్యాక్స్ అమలు అనేది చారిత్రాత్మక నిర్ణయం

**కేంద్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు.. ఏపీలో డబుల్ బెనిఫిట్ సూపర్ 6 - జీఎస్టీ 2.0 అమలు అవుతున్నాయి.**

**ుచీఫ్ విప్ జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ తామస్ -ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్**

చిత్తూరు,అక్టోబర్ 19 (గరుడదాత్రన్యూస్)భారతదేశంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి ప్రజలకు మేలు కలిగించే పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, అందులో వన్ నేషన్ - వన్ ట్యాక్స్ అమలు అనేది చారిత్రాత్మక నిర్ణయమనిచీఫ్ విప్ మరియు గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్ పేర్కొన్నారు, ఆదివారం
సూపర్ జీఎస్టీ– సూపర్ తగ్గింపు జిల్లాలోని అన్ని శాఖలఆధ్వర్యంలోజ్యోతిరావు పూలే భవన్ , స్టాల్స్ ను స్థానికఎమ్మెల్యే పరిశీలించారు ఈ కార్యక్రమంలో, నగర మేయర్ ఆముద, జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్,చూడ చైర్మన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, డిఆర్ఓ మోహన్ కుమార్, జిల్లా అధికారులు, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు, సుమారు 36 స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. అనంతరం ముగింపు సందర్భంగాజరిగినసమావేశంలో ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ మరియు జీడీ నెల్లూరు శాసనసభ్యులు థామస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జి ఎస్ టి 2.0 ద్వారా పన్నులను తగ్గించడం జరిగిందని, పన్నుల విధానంలో సంస్కరణల తీసుకురావడం ద్వారా రాష్ట్రానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆదాయం తగ్గుతుందని అన్నారు. ప్రభుత్వానికి ఆదాయం తగ్గినా పేద మధ్య తరగతి వారికి మేలు జరుగుతుందన్న కారణంగా దేశంలో మొదటిసారిగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అసెంబ్లీ సాక్షిగామద్దతుతెలిపిందన్నారుజి ఎస్ టి 2.0 ద్వారా కలిగే మేలు పై ప్రజలకు అవగాహన కలిగించేలా నెల రోజులుగా విస్తృతంగా

సదస్సులు నిర్వహించడంజరిగిందన్నారు. కార్యక్రమముగింపుసభనిర్వహించుకున్నామన్నారు. జి ఎస్ టి 2.0 ద్వారా క్యాన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధుల మందుల పై జి ఎస్ టి ను పూర్తిగా తొలగించడంతోవైద్యఖర్చుతగ్గుతుందన్నారు. వీటితో



పాటు నిత్యావసర వస్తువైనా కాయగూరల పై జి ఎస్ టి సున్నా చేశారన్నారు. ఇలా జి ఎస్ టి 2.0 ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు నెలవారీఖర్చుతగ్గుతాయన్నారు. ధరలు తగ్గితే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని, తద్వారా ఉత్పత్తిసామర్థ్యంపెరగడంతోఉపాధిఅవకాశాలు పెరుగుతాయన్నారు.చిన్న మధ్య తరహా పరిశ్రమలకు ఊతం ఇవ్వడంతో పాటు ఔత్సాహికపారిశ్రామికవేత్తలుగా యువతకు ఎం ఎస్ ఎం ఈ ద్వారా రుణ సౌకర్యం కలిగించడంజరుగుతుందన్నారు. మేక్ ఇన్ ఇండియా ద్వారా దేశీయ వస్తువులకు గిరాకీ ఎక్కువ అవుతుందన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్మాట్లాడుతూఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి ప్రజలకు మేలు కలిగించే పలు కార్యక్రమాలు అమలు చేయుచున్నదని తెలిపారువన్ నేషన్ - వన్ ట్యాక్స్ అమలు అనేది చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ప్రజలకు మేలు చేయాలని తపన ఉండే ఎన్డీఏ ప్రభుత్వం అందించిన ఫలాలకు ఒకగొప్పఉదాహరణ జీఎస్టీ 2.ఓ అమలు అని తెలిపారు. పేదలకు ఉపయోగపడే అన్ని రకాల వస్తువుల పై జీఎస్టీ తగ్గించామని,జిఎస్టి తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వం 8 వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోతున్నప్పటికీ ప్రజల సంక్షేమం దృష్టిపై కేంద్ర



ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికిఅంగీకరించిందన్నారు. ప్రతి కుటుంబానికి దాదాపు సంవత్సరానికి 18 నుండి 20 వేలు ఆదా అయ్యేలా సూపర్ జీఎస్టీ 2. ఓ అమలు ద్వారా మేలు కలుగుతోందని అన్నారు. అనంతరం డిఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఆలోచనల మేరకు జిల్లాలో నాలుగు వారాలపాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని , జిల్లాస్థాయి, నియోజకవర్గస్థాయి, మండల స్థాయి విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి జిఎస్టి తగ్గింపు పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు, వ్యవసాయ ఉత్పత్తి, వైద్య రంగం, పౌల్ట్రీ రంగం, సంబంధించిన ప్రజలకు సూచిక బోర్డుల ద్వారా తగ్గింపు ధరలు అవగాహన నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో కమర్షియల్ట్యాక్స్అధికారిరఘునాథరెడ్డిటిడిపి పార్టీ జిల్లా అధ్యక్షుడు సి ఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేష్ యాదవ్, ఆర్డీవో శ్రీనివాసులు,చిత్తూరు తహశీల్దార్, కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్లు, జిల్లా అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చింది తక్కువే అయినా గౌరవంగా ఇచ్చినందుకు సీఎం బాబుగారికి ధన్యవాదాలు “

**- నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నాటకం తిరుమలయ్య హర్షం.**

మనుబోలు. 19.10.2025.(గరుడ దాత్రి)
తేది 18/10/2025 వ తేది గౌరవముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డి. ఏ. (3.64)రూపంలో ఇచ్చింది తక్కువే అయినా అత్యంత గౌరవంగా ఇచ్చినందుకు నెల్లూరు జిల్లా యన్. టి. ఏ. ( నోబెల్ టీచర్స్ అసోసియేషన్) తరపున ధన్యవాదాలు తెలియచుస్తున్నట్లు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాటకం తిరుమలయ్య హర్షణ వ్యక్తం చేశారు. ఎందుకంటే గతంలో(2019 నుంచి 2024 వరకు) ఉద్యోగసంఘ నాయకులు నేరుగా సి. యం. గారిని కలిసిన సందర్భం లేదు కానీ నిన్న జరిగిన సమావేశంలో గౌరవ సి. యం గారు సంఘనాయకులను ఇంటికి వచ్చిన బంధుమిత్రులను గౌరవించినట్లు గౌరవించి రాష్ట్ర పరిస్థితిని వివరించి ఇచ్చిన డి. ఏ. తక్కువే అయినప్పటికీ సంతోషాన్ని యన్. టి
ఏ తరపున తెలుపుతూ ఐ. ఆర్ ఒక 20 % ఇచ్చివుంటే బాగుండేది అని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాము నాటకం తిరుమలయ్య అధ్యక్షులు
%జష్ట% చెన్నయ్య ప్రధానకార్యదర్శి
యన్. టి. ఏ. నెల్లూరు జిల్లా

# పల్లెల్లో దీపావళి సందడి.

**పేదవాడి కి అందుబాటులో లేని టపాసులు.**



మనుబోలు. 19.10.2025.(గరుడ దాత్రి ) పల్లెల్లో దీపావళి సందడి కనబడుతోంది. టపాసుల విక్రయాలు ఊపొందుకున్నాయి.ధరలు మాత్రం తారాజువల్లా ఆకాశాన్ని అంటుకున్నాయి. వర్షం రాకుంటే దీపావళి ధూమ్ ధామ్ గా చేస్తారు. వానొస్తే దీపావళి తుస్ మంటుంది. సోమవారం మధ్యాహ్నం నుండి దీపావళి గడియలు ప్రారంభమవుతాయని సమాచారం. సోషల్ మీడియాలో దీపావళి వాట్సాప్ లో వెల్లు వెతుతున్నాయి. సెల్ ఫోన్ లో శుభాకాంక్షలు హల్చల్ చేస్తున్నాయి. సెల్ఫోన్లోనే పండుగ సందడి బాగా కనిపిస్తోంది. దీపావళికి అంటూ ప్రత్యేక శోభ ఉంది. ముఖ్యంగా పిల్లలకు విద్యార్థులకు దీపావళి ప్రత్యేకము. ఇక టపాసులు ధరలు సామాన్యుడుకు అందుబాటులో లేదు. కోదండరాంపురంలో సిపిఆర్ కళ్యాణ మండపంలో స్టాల్స్ పెట్టారు. వాతావరణము ఇప్పటి వరకు అనుకూలంగా లేకపోవడం పెద్ద ఇబ్బందిగా మారింది. జిల్లా వ్యాప్తంగా తరచూ వర్షాలు దీపావళి పండుగకు సంకటనగా మారాయి. చాలామంది హెూల్ సేల్ షాపులకు వెళ్లి టపాసులు కొనుగోలు చేస్తున్నారు.

# గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో పేదలకు అండగా ఎమ్మెల్యే డాక్టర్ థామస్

**భారీ వర్షంలో కూలిపోయిన కుమారి పూరి గుడిసె**

**కుమారి కి 50 వేల రూపాయలు చెక్కు ను అందించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ థామస్**

ఎస్ఆర్ పురం న్యూస్..గంగాధర నెల్లూరు మండలం ఎల్లమ రాజు పల్లి గ్రామానికి చెందిన కుమారి అనే మహిళ పూరిల్లు భారీ వర్షం కారణంగా పూరిగుడిశా కూలిపోవడంతో ఇంట్లో ఉన్న నిత్యవసర సరుకులు అన్ని కట్టుబొట్లతో మాత్రమే మిగిలింది ఈ విషయం ప్రభుత్వ విప్ గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ థామస్ సార్ కు తెలిసిన వెంటనే చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలియజేసి కుమారి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకోవాలని తెలిపారు అలాగే 50 వేల రూపాయల చెక్కును అందించారు.. కుమారికి త్వరలో ఎన్టీఆర్ గృహకల్పన కింద ఇల్లు మంజూరు చేస్తాం అని ఎమ్మెల్యే డాక్టర్ థామస్ హామీ ఇవ్వడం జరిగింది దీంతో కుమారి మాట్లాడుతూ సకాలంలో స్పందించి మా ఇల్లు పరిశీలించే నాకు వెంటనే 50000 రూపాయలు చెక్కు అందించే నూతన ఇల్లు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని కుమారి తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ యుగంధర్, గంగాధర్ నెల్లూరు మండల పార్టీ అధ్యక్షుడు స్వామి దాస్ పెనుమూరు మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణమ నాయుడు పాలసముద్రం టిడిపి యువ నాయకుడు తాళ్లూరి శివ యాదవ్ సాధికార సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్ టిడిపి యువ నాయకుడు హరీష్ యాదవ్ శిల్పా , జీకే కిషోర్ నాయుడు ప్రసాద్ జాఫర్ కడప గుంట ఆర్ముగం బుల్లెట్ రాజా గంగాధరం, వెదురుకుప్పం సహకార సంఘ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి,పెనుమూరు మండల



అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు తలారి రెడ్డప్ప, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్, జనసేన చందు, మోహన్ నాయుడు, మోహనమ్మ,, కార్వేటినగరం సహకార సంఘ డైరెక్టర్ చంగల్రాయలు బుజ్జి జాన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక రద్దు.



ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక, డయల్ యువర్ కమిషనర్ దీపావళి పండుగ సందర్భంగా రద్దు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సోమవారం మాత్రం దీపావళి సందర్భంగా రద్దు చేస్తున్నామని, వచ్చే సోమవారం యాదావిధిగా ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక, డయల్ యువర్ కమిషనర్ నిర్వహిస్తామని తెలిపారు.

# భారీ వర్షాల హెచ్చరిక నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**-మత్స్యకారులు ఎవ్వరూ వేటకు వెళ్ళరాదు**

**-సముద్రంలో ఉన్న మత్స్యకారులు తప్పనిసరిగా అక్టోబర్ 21 లోపు తీరానికి చేరుకోవాలి**

**తీర ప్రాంత గ్రామాల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి-జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

మనుబోలు. 19.10.2025(.గరుడ దాత్రి)
ఆగ్నేయ బంగాళాఖాతంపై ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని,దీని ప్రభావంతో మంగళవారం నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నందున జిల్లాలోని ప్రజలు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. ఈ అల్పపీడనం 48 గంటల్లో పశ్చిమ–వాయువ్య దిశగా కదులుతూ దక్షిణమధ్య బంగాళాఖాతం,పశ్చిమమధ్య బంగాళాఖాతం ప్రాంతాల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందన్నారు.దీని ప్రభావంతో బుధవారం నుంచి జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈనెల 23 నుంచి 25 వరకు భారీ వర్షాల ప్రభావం అధికంగా ఉంటుందని, ఈ ప్రభావంతో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.
మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదు
అక్టోబర్ 21వ తేదీ మధ్యాహ్నం నుండి దక్షిణ మరియు మధ్య బంగాళాఖాతంలోకి సముద్రయాత్రలు చేయరాదని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ అయినట్లు కలెక్టర్ తెలిపారు.
మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకూడదని, సముద్రంలో ఉన్న మత్స్యకారులు తప్పనిసరిగా అక్టోబర్ 21 లోపు తీరానికి చేరుకోవాలన్నారు. వాతావరణ శాఖ సూచన మేరకు అక్టోబరు 22 మరియు 23 అక్టోబర్ తేదీల్లో సముద్రయాత్రలు చేయరాదని సూచించారు.



ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసేప్పుడు ప్రజలు చెట్ల క్రింద నిలబడరాదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు.తీర ప్రాంతాల్లో గాలి వేగం గంటకు 45%-%65 కిమీ వరకు ఉండవచ్చున్నారు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.
ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, జిల్లా అధికారుల సూచనలను పాటించాలని కలెక్టర్ సూచించారు.

# ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.




కుప్పం,అక్టోబర్ 19 (గరుడ ధాత్రి న్యూస్): కుప్పం నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సలహా మండలి పొలిటికల్ చైర్మన్, కుప్పం తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లు చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు, మహిళలకు, యువతకు, రైతులకు, అన్ని శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భగవంతుని ఆశీస్సులతో దీపావళి పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరి జీవితంలో దీపావళి వెలుగులు నింపాలని, శ్రీ వెంకటేశ్వర స్వామి సిరిసంపదలు,ఆనందం, ఆరోగ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

# పెట్టుబడుల సాధనలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ల కృషి ప్రశంసనీయం.

## -మాజీ శాసనమండలి సభ్యులు, టిడిపి అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు.

కుప్పం,అక్టోబర్ 19 (గరుడ ధాత్రి న్యూస్): రాష్ట్రానికి పెట్టుబడుల సాధనలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల కృషి ప్రశంసనీయమని మాజీ శాసనమండలి సభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు గౌని వారి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం ఆయన కుప్పంలోని గరుడ ధాత్రి దినపత్రిక ప్రతినిధితో మాట్లాడారు. పెట్టుబడిల సాధనలో ఏపీ అద్వితీయ ప్రస్థానం కొనసాగిస్తున్నదని అన్నారు. చంద్రబాబు బ్రాండ్ తో రాష్ట్రానికి 4.76 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. రాష్ట్రంలో 14.4 శాతం పెట్టుబడులు పెరిగాయి అన్నారు. పెట్టుబడుల సాధనలో రాష్ట్రం కేవలం 16 నెలల కాలంలోనే రెండవ స్థానంలోకి రావడం జరిగిందన్నారు. పెద్దపెద్ద రాష్ట్రాలను పక్కకు నెట్టుకుంటూ అభివృద్ధిలో దూసుకుపోతున్నదన్నారు. రాష్ట్రాన్ని వచ్చే ఏడాది దేశంలోనే పెట్టుబడుల సాధనలో నెంబర్ వన్ స్థానంలో నిలిచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు నాయుడు నాడు హైదరాబాద్, నేడు స్వర్ణాంధ్ర నిర్మాణం కోసం పని చేస్తున్నారన్నారు. కష్ట సమయంలో బాధ్యతలు చేపట్టి ఓర్పు, నేర్పుతో, అద్భుతాలు సృష్టించడం చంద్రబాబుకు మాత్రమే సాధ్యమన్నారు. దీపావళి సందర్భంగా రాష్ట్రంలోని ఉద్యోగులకు డిఏ ప్రకటించడం హర్షనియమన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక డిఏ కానుకగా ప్రకటించిందని దీనికోసం నెలకు ప్రభుత్వం 164 కోట్ల రూపాయలు వెచ్చించనుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటి విద్యాశాఖ మంత్రి నారా




లోకేష్ లు రాష్ట్రానికి గూగుల్ ను తీసుకువచ్చేందుకు చేసిన కృషి ఫలించిందని ఆయన కొనియాడారు.

# కలెక్టర్, ఎస్పీ కుటుంబ సభ్యులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన గురజాల ప్రతిమ




చిత్తూరు అక్టోబర్ 19 ( గరుడ దాత్రిన్యూస్)చిత్తూరుఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సతీమణి గురజాల ప్రతిమ ఆదివారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ సతీమణి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి సతీమణి శ్రీమతి అమూల్యని ఆదివారంమర్యాదపూర్వకంగా కలిసిదీపావళి శుభాకాంక్షలు తెలిపిమిఠాయిలు పంచుకొని ఆప్యాయంగా పలకరించుకొని దీపావళికి చేసుకొని వంటకాలు గురించి సరదాగా మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో గురజాల నీరజ,తదితరులుపాల్గొన్నారు.

# గది లో అమ్మాయితో చిక్కిన ఆపరిచితుడు. మహిళలు వార్నింగ్

మనుబోలు. 19.10.2025.(గరుడ దాత్రి) కోదండ రామపురం లో ఓ అపరిచితుడు తన రూమ్ లోకి అమ్మాయిని తీసుకొచ్చాడు. గదిలో అమ్మాయితో రాసలీలలు చేసిన యువకుడిని అక్కడ వీధిలో ఉన్న మహిళలు రెడ్ హ్యాండుగా పట్టుకున్నారు. తమ వీధిలో రూము తీసుకొని పెళ్లి కాకుండా అమ్మాయితో రాచ లీలలు ఆడటం పట్ల మహిళలు ఫుల్ వార్నింగ్ ఇచ్చి వదిలేసారు. మండల కేంద్రమైన కోదండరాంపురంలో విచ్చలవిడిగా ఇల్లుకొత్త వాళ్ళ కుబాడుగకు ఇచ్చే స్తున్నారు. ముఖ్యంగా పలు ప్రాంతాల్లో ఫ్యాక్టరీ లలో పనిచేసే ఇతర రాష్ట్రాలు వారు గుర్తు తెలియని వ్యక్తులు అపరిచితులుఇక్కడ బాడుగలకు దిగుతున్నారు. ఈ ప్రయత్నంలో కోదండరాపురంలో ఓ వీధిలో శనివారం రాత్రి ఒక యువకుడు తన గదికి ఓయవతిని తీసుకొచ్చాడు. ఆ వీధిలో బయట కబుర్లు చెప్పుకుంటున్న మహిళలు కంట్లో పడ్డాడు. వీరిని చూసిన ఆ మహిళలకు రాత్రంతా నిద్ర పట్టలేదు. మా వీధిలో మా కళ్ళముందే ఓ యువకుడు ఓ పెళ్ళికాని అమ్మాయిని గదిలోకి తీసుకురావడానికి జీర్ణించుకోలేకపోయారు. ఆదివారం ఉదయం సదరు మహిళలు నేరుగా ఆ గదికి వెళ్లారు. ఆ యువకుడ్ని నిలదీశారు. ఎవరు? ఆ అమ్మాయి ఎందుకు తీసుకొచ్చావు ఇక్కడ సంసార్లు ఉండే కొంపలు అంటూ తిట్ల పురాణం ఎత్తుకున్నారు. ఆ అమ్మాయి తన చెల్లిని రాత్రి ఇక్కడ బసచేసిందని ఆ యువకుడు బుకాయించాడు. మహిళలు వాడి మాటలకు నమ్మకుండా పోలీసులకి ఫోన్ చేసి ఇద్దరిని పట్టిస్తామని వార్నింగ్ ఇచ్చారు.పెళ్లి కాకుండా ఇవి ఏమి పనులు. సిగ్గు లేదా అయవతకీ..ఫుల్ డోస్ ఇచ్చారు. ఇంకెప్పుడు ఇలా చేయనని యువకుడు మహిళలను ప్రాధేయపడి. కాళ్ళు పట్టుకున్నాడు. కుయ్యో మొర్రో అనడంతో వాళ్లను మహిళలు వదిలేశా

# రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు.

కుప్పం,అక్టోబర్ 19 (గరుడ ధాత్రి న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.




దీపం జ్యోతిః పరంబ్రహ్మ దీపం సర్వతమోపహమ్,దీపేన సాధ్యతే సర్వమ్ సంధ్యా దీప నమోస్తుతే. పరబ్రహ్మగా భావించే దీపాన్ని ఆరాధించే పవిత్ర దినం అయిన దీపావళి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. లోకాన్ని పీడిస్తున్న నరకాసురుడు అనే రాక్షసుడిని శ్రీ కృష్ణ, సత్యభామ కలిసి వధించిన రోజు ఇది. దీపావళి అంటేనే చీకట్లను పారద్రోలి వెలుగులు తీసుకువచ్చే పండుగ. ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో మరిన్ని వెలుగులు తీసుకురావాలని, రాష్ట్రం ప్రగతితో ప్రకాశించాలని ఆకాంక్షిస్తున్నాను అని పేర్కొన్నారు.



# టపాకాయల దుకాణా పై పోలీసుల దాడి

పెనుమూరు.... గరుడాద్రి

అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా టపాకాయల విక్రయిస్తున్న దుకాణం పై పెనుమూరు పోలీసులు ఆదివారం దాడులు నిర్వహించారు. సందర్భంగా పెనుమూరు ఎస్సై వెంకట్ నరసింహ మాట్లాడుతూపెనుమూరు మండలంలోని సాతంభాకం గ్రామానికి చెందిన కేశవ రెడ్డి ఎలాంటి అనుమతులు లేకుండా టపాకాయలను విక్రయిస్తున్నట్లు సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించి రూ.42,220 వేల విలువ గల టపాకాయలను స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# సామాజిక సేవా కార్యకర్తకు సమాజ మిత్ర బిరుదు ప్రధానం

పలమనేరు అక్టోబర్19 (గరుడ ధాత్రి న్యూస్ ) :



పలమనేరులో సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు చిరపరిచితులే. ఆయన సేవా కార్యక్రమాలను గుర్తించి ఆదివారం శ్రీ జ్ఞానేశ్వరి ట్యుటోరియల్స్ వ్యవస్థాపకుడు పసుపర్తి లోకేష్ మధుమోహన్రావును సత్కరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మానవసేవే మాధవసేవ అని, ప్రజాసేవ గోవింద సేవతో సమానమని, ఇన్ని సేవా కార్యక్రమాలు చేసినా, చేస్తున్న... మధుమోహన్రావును సత్కరించడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా లోకేష్ తెలియజేశారు. ఆయనకు సమాజమిత్ర బిరుదు ప్రధానం చేస్తున్నట్లు జ్ఞానేశ్వరి ట్యుటోరియల్స్ వ్యవస్థాపకుడు లోకేష్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జ్ఞానేశ్వరి ట్యుటోరియల్స్ విద్యార్థులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వ పాలనలో పుష్కలంగా వర్షాలు..

గుడిపాల,అక్టోబరు 19 (గరుడదాత్రి న్యూస్) గుడిపాల... కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత వర్షాలు పుష్కలంగా కురిసి చెరువులు వాగులు వంకలు జలకలను సంతరించుకుందని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అన్నారు ఆదివారం మండలంలోని



గుడిపాల పంచాయతీ నారాయణరెడ్డి చెరువుకు వసంతాపురం పంచాయతీ బంగారక్క చెరువు నందు జల హారతి కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా చెరువు నందు గంగాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి గంగమ్మకు పసుపు కుంకుమ సారే సమర్పించి పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రమంతా సస్యశ్యామలంగా మారిందని వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతులు పంటలు పండించడంపై దృష్టి పెట్టారని ఆయన తెలిపారు కార్యక్రమంలో చూడ చైర్పర్సన్ కటారి హేమలత చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు సి ఆర్ రాజన్ మాజీ ఎమ్మెల్సీ దొరబాబు డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే తల్లిదండ్రులు రజిని చెన్నకేశవల్ నాయుడు సింగల్ విండో అధ్యక్షుడు ప్రతాప్ నాయుడు ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం మాజీ ఎంపీపీ అనిల్ కుమార్ మాజీ జెడ్పిటిసి సుమతి మురళి నియోజకవర్గ మహిళా అధికార ప్రతినిధి తుమ్మల లలిత నాయకులు బాలాజీ నాయుడు హేమాద్రి నాయుడు నాగరాజ్ యాదవ్ లీలావతి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## బద్వేలు టిడిపి సీనియర్ నాయకులు డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



బద్వేలు గరుడ ధాత్రి ప్రతినిధి

దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలందరూ వారికి ఐకమత్యంతో ఆశీస్సులు అందించాలని కడప జిల్లా ప్రజలకు , యువతకు, రైతులకు, అన్ని శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు రాష్ట్ర టిడిపి సీనియర్ నాయకులు డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో దీపావళి పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరి జీవితంలో దీపావళి వెలుగులు నింపాలని, శ్రీ వెంకటేశ్వర స్వామి సిరిసంపదలు , ఆనందం, ఆరోగ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ఇండ్ల వద్ద పిల్లలు టపాకాయలు కాల్చేటప్పుడు పెద్దలు జాగ్రత్తగా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని కోరారు

# కాణిపాకం వరసిద్ధ వినాయక స్వామి సేవలో పలువురు ప్రముఖులు

కాణిపాకం అక్టోబర్19( గరుడ దాత్రి న్యూస్) కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామిని ఆదివారం ప్రముఖులు దర్శించుకున్నారు. పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అనుపమ చక్రవర్తి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం చీఫ్.విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ మురళీకృష్ణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ కుమారుడు సినిమా హీరో గల్లా అశోక్ స్వామివారిని దర్శించుకున్నారు. కాణిపాకం నిత్య అన్నదానం ట్రస్ట్ కి బెంగళూరుకు చెందిన రవి కాంత్ కుటుంబ



సమేతంగా ఆలయానికి వచ్చేసి లక్ష రూపాయలు అందించారు. వీరందరికీ ఆలయ ఏఈఓ కృష్ణారెడ్డి. సూపర్డెంట్ వాసు.టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు దర్శన ఏర్పాట్లు చేసి తీర్థప్రసాదాలు అందించి స్వామివారి చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది ఎస్సై నర్సింహులు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## -రాష్ట్ర టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ నాయుడు

సోమల, అక్టోబర్ 19 ( గరుడ ధాత్రి న్యూస్ ):



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో చిరకాలం ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలందరూ వారికి ఐకమత్యంతో ఆశీస్సులు అందించాలని నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు, మహిళలకు, యువతకు, రైతులకు, అన్ని శాఖల అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు రాష్ట్ర టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ నాయుడు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో దీపావళి పండుగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరి జీవితంలో దీపావళి వెలుగులు నింపాలని, శ్రీ వెంకటేశ్వర స్వామి సిరిసంపదలు , ఆనందం, ఆరోగ్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ఇండ్ల వద్ద పిల్లలు టపాకాయలు కాల్చేటప్పుడు పెద్దలు జాగ్రత్తగా పిల్లలను చూసుకోవాలన్నారు.

# మండలప్రజలకు దీపావళి శుభాకాంక్షలు... గాలి బ్రదర్స్,

తొట్టంబేడు అక్టోబర్ 19, గరుడ దాత్రీ న్యూస్) శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండల ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు కార్యకర్తలకు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మండల పార్టీ మాజీ అధ్యక్షులు గాలి మురళి నాయుడు మండల ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ



సందర్భంగా గాలి బ్రదర్స్ మాట్లాడుతూ ఈ దీపావళి పండుగనుమండల ప్రజలు, జాగ్రత్తలు పాటించి కుటుంబ సభ్యులు తో సంతోషంగా పండగ జరుపుకోవాలని, వారు కోరుకున్నారు

# కూటమి ప్రభుత్వ పాలనలో సంమృద్ధిగా వర్షాలు

## చెరువుల్లో జల హారతి ఇచ్చిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

చిత్తూరు అక్టోబర్ 19 (గరుడ దాత్రి న్యూస్)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో వర్షాలు సంమృద్ధిగా కురుస్తున్నాయని, చెరువులు నీటితోకళకళలాడుతూవాగులువంకలుపొంగిపొర్లుతున్నాయని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. ఆదివారం గుడిపాల మండలంలో జల హారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటగా గుడిపాల చెరువులో గంగాదేవికి శాస్త్రోక్తంగా ప్రత్యేకపూజలునిర్వహించారు. గంగమ్మకు పసుపు, కుంకుమ, సారే సమర్పించి పూజ చేశారు. గుమ్మడికాయతో హారతిపట్టారు.అనంతరంవసంతాపురం బంగారక్క చెరువులో నిర్వహించిన జల హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. చెరువు నీటిలో పూజలు నిర్వహించి హారతి సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పాలనలో ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారనిఅటు సంక్షేమ పథకాలు,ఇటు అభివృద్ధి పనులతో సంతోషంగా ఉన్నారన్నారు.వర్షాలు సంమృద్ధిగా కురవడంతో రైతులు వ్యవసాయ పనుల్లో బిజీగా మారతారని, రైతులు బాగుంటేరాష్ట్రంబాగుంటుందన్నారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, చిత్తూరు తెదేపా పార్లమెంటరీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ఎమ్మెల్యే తల్లిదండ్రులు రజని, గురజాల చెన్నకేశవుల నాయుడు,తెదేపా మండల ఉపాధ్యక్షులు ధనసింగ్, ప్రధానకార్యదర్శిబాలసుబ్రమణ్యం యాదవ్, సింగల్ విండో అధ్యక్షులు ప్రతాప్ నాయుడు, నాయకులు అనిల్, నాగరాజు యాదవ్, బాలాజీ నాయుడు, హరి, హేమాద్రి నాయుడు, లీలావతి, నరేష్, గురప్ప నాయుడు,కూటమినాయకులు పాల్గొన్నారు

# గూడూరులో జర్నలిస్ట్‌లు నిరసన.

## జర్నలిస్ట్ ల పట్ల పోలీస్ వైఖరిని నిరసిస్తూ రాస్తారోకో,

## జర్నలిస్ట్ పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.-రోడ్డెక్కిన జర్నలిస్ట్ లు,





3 మనుబోలు 19. 10.2025.(గరుడ దాత్రి )తిరుపతి జిల్లా గూడూరులో పోలీసుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ జర్నలిస్ట్ లు కదం తొక్కారు.జర్నలిస్ట్ పై దాడి చేసిన ఆకతాయిల పై గూడూరు ఒకటవ పట్టణ పోలీసులు నామమాత్రపు కేసు నమోదు చేయడం తో జర్నలిస్ట్ లుఆదివారం రోడ్డెక్కారు.ఓ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మద్యం మత్తు లో రాత్రి వేళల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలు భయాందోళనలు చెందేలా త్రిబుల్ రైడింగ్ తో అక్టోబర్ 15 వ తేదీ రాత్రి సాదు పేట సెంటర్ లో హల్ చల్ చేశారు. ఫుల్లు గా మద్యం సేవించిన త్రాగుబోతు విద్యార్థులు అక్కడ ద్విచక్ర వాహనం పై నుంచి అదుపుతప్పి పడడం తో ఓ విలేఖరి, స్థానికులు క్రిందపడిన వారిని లేపారు. లేపిన వారిని దుర్భాషలాడుతూ ఆకాతాయిలు వీరంగం సృష్టించి దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన పోలీసులు దృష్టికి వెళ్ళినా చర్యలు చేపట్టడం లో జాప్యం చేశారు.ఇదే విషయమై పట్టణ సీఐ శేఖర్ బాబును కలిసిన జర్నలిస్ట్ ప్రతినిధులతో నిర్లక్ష్యంగా మాట్లాడడం

,వ్యంగ్యం గా వ్యవహరించడం, ఆకాతాయిలపై నామ మాత్రపు సెక్షన్ లతో కేసు నమోదు చేయించడం పట్ల జర్నలిస్ట్ లు నిరసన వ్యక్తం చేశారు. గూడూరులోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద భైఠాయించి రాస్తా రోకో చేపట్టారు.ముందుగా మహనీయుడు డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు."రాజ్యాంగాన్ని పరిరక్షించండి-మీడియా స్వేచ్ఛను రక్షించండి ",

గూడూరు లో జర్నలిజం ను కాపాడండి ", "జర్నలిస్ట్ ల పట్ల పోలీసుల నిర్లక్ష్య వైఖరి నశించాలి", ఆకాతాయిల పై కఠిన చర్యలు తీసుకోవాలి" అంటూ నినాదాలు చేపట్టారు.లిఈ సందర్భంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంఘాల నాయకులు జీ. బాబు మోహన్ దాస్,ఉదతా శరత్ యాదవ్,కలగుంట సుబ్రహ్మణ్యం, ఉసురుపాటి రఘు తదితరులు మాట్లాడుతూ గూడూరు జర్నలిస్ట్ పట్ల పోలీసుల తీరు,నిర్లక్ష్య ధోరణి విచారకరమన్నారు.సాక్షాత్తు జర్నలిస్ట్ లే గూడూరు లో న్యాయం కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి దురదృష్టకరం అన్నారు.సంఘటన పై పునర్విచారణ జరిపి మద్యం మత్తు లో జర్నలిస్ట్ పై దాడి చేసిన ఆకాతాయిలపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్ష పడేలా చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గూడూరు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నాయకులు చిరువెళ్ల సునీల్ కుమార్,శివ కుమార్,ప్రభుదాస్, నానీ,సతీష్,స్వామి దానం,రసూల్,శ్రీను,సుభాన్,సలీం,ఖాదర్, వినయ్,అనీల్ శశి,ఆత్మకూరు సురేష్, నాగరాజు,కిషోర్,మంగళపూరం శ్రీనివాసులు,నిరంజన్,జనార్దన్, ఆశిం, సిరాజ్, కృప,రమణయ్య తదితరులు పాల్గొన్నారు



# చెక్ డ్యామ్ ల నిర్మాణాల కొరకు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లండి -టిడిపి నాయకులు

సోమల, అక్టోబర్ 19 ( గరుడ ధాత్రి న్యూస్ ):
మండలంలో తెగిపోయిన చెక్ డ్యామ్ ల నిర్మాణాల కొరకు ప్రభుత్వాల దృష్టికి జిల్లా యంత్రాంగం కలెక్టర్ దృష్టికి,, ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోవాలనీ సోమల మండల ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస్ నాయుడు , సోమల మండల సింగల్ విండో చైర్మన్ శివశంకర్ కోరారు. సోమల మండలంలో భారీ వర్షం వల్ల గువ్వల గుట్ట చెన్నపట్నం చెరువు దగ్గర ఎస్సీ కాలనీకీ పోదారి , జీరోలంక వంక , తుగుడం వారి వడ్డేపల్లి వద్ద దల్వాయి చెరువు, పెద్ద ఉప్పరపల్లి ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర గార్గేయ నది, తెగిపోవడం జరిగాయి . దాదాపు 12 పంచాయితీలకు రాకపోకలు ఆగిపోయాయన్నారు. గత 12 సంవత్సరాలుగా చెక్ డాములు కూలిపోవడంతో తాత్కాలికంగా మరమ్మత్తుడు ఏర్పాటు చేస్తున్నారని రైతులు ప్రజలు విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు సంబంధిత అధికారులు స్పందించే శాశ్వతమైన నిర్మాణాలు చేయాల్సి ఉందని కోరారు ఈ కార్యక్రమంలో పి ఎం మల్లికార్జున, వర్ధన్ మహేంద్ర బాబు, మణి, చాణిక్య తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేసేది తమ స్వార్థ ప్రయోజనాల కొరకే

## -ప్రైవేటుపరం చేస్తే పేద పిల్లలు ఎలా డాక్టర్లు అవుతారు:?

## -నారాయణ కృష్ణ చైతన్య భాష్యం యాజమాన్యానికి అప్పగిప్పందుకే ఈ ప్రైవేటీకరణ

కోట అక్టోబర్ 19 ( గరుడ ధాత్రి న్యూస్).
మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పాలకుల స్వార్థ ప్రయోజనాలు ముడిపడి ఉందని ఎమ్మెల్సీ గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి అయిన మేరీగ మురళి నొక్కి వక్కాణించారు. ఆదివారం సాయంత్రం కోట మండలంలోని గ్రామాలలో ముఖ్యంగా అల్లంపాడు లో జరిగిన మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతాకాల సేకరణలో భాగంగా జరిగిన సభలో ఆయన ప్రసంగిస్తూ ఎన్నికల హామీలను తుంగలో తొక్కడం చంద్రబాబు నాయుడుకి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన చెబుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వాళ్లకు అప్పగిస్తే కోట్ల రూపాయల ఖర్చుపెట్టి పేద పిల్లలు ఎలా డాక్టర్లు అవుతారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి కేంద్రం నుండి 17 మెడికల్ కాలేజీలను మన రాష్ట్రానికి సాధించుకొని వస్తే వాటిని ప్రైవేటుపరం చేసే ప్రయత్నం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చేస్తుందని ఇది సమంజసమైన పని కాదన్నారు. ప్రతి జిల్లాకి ఒక మెడికల్ కాలేజీ అందుకు అనుసంధానంగా ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రభుత్వ పరంగా ఉంటే పేదలు డాక్టర్లు అయ్యేందుకు వీలుంటుందని అంతేగాక మెరుగైన వైద్యం పేదలకు అందుతుందని ఆయన చెప్పారు. గతంలో ఆర్టీసీని కూడా ప్రైవేటు ప్రయాణం చేసే ప్రయత్నంలో ఉండగా మన జగనన్న వచ్చి ఆర్టీసీని సైతం ప్రభుత్వ పరం చేశారన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయడం ఒక దుర్మార్గమైన చర్యగా ఆయన అభివర్ణించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఫీజు రీయంబర్స్మెంట్ ప్రవేశపెట్టి ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని వారి కుటుంబాలు సమాజంలో ఒక స్థాయికి ఎదిగాయ్ అన్నారు. దానిని ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి కూడా కొనసాగించి పేద పిల్లల భవిష్యత్తును అభివృద్ధి పథంలో నడిపారు అన్నారు. ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టి ఎంతో మంది పేదలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకుని ఊపిరి పోసుకున్నారన్నారు. మరి ఈ ప్రభుత్వం ఆరోగ్యశ్రీని కూడా రద్దు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాలు చేయించి నవంబర్లో గవర్నర్ కి మన జగనన్న సమర్పించడం జరుగుతుందన్నారు. జగనన్న సాధించిన 17 మెడికల్ కాలేజీలలో ఐదు నిర్మాణాలు పూర్తిచేసి అడ్మిషన్లు కూడా జరుగుతున్నాయని వాటిని ప్రైవేట్ పరం చేయడం ఏమిటని పార్టీ సీనియర్ నాయకులు పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులైన పేర్నర్ శ్యాం ప్రసాద్ రెడ్డి దుయ్యబడ్డారు. రాష్ట్రంలోని సన్న కారు రైతుల బ్రతుకులు ఈ ప్రభుత్వంలో బు గ్గిపాలు అయిందని జగనన్న ప్రభుత్వంలో పుట్టి 24000 అమ్మిన ధాన్యం ఈరోజు 16 వేలకు కూడా అడగడం లేదని ఇక యూరియా విషయానికి వస్తే అందని ద్రాక్ష పండులా తయారైంది అన్నారు. ప్రస్తుతం కల్తీ మద్యం వేరులే పారుతుందని అదేవిధంగా రైతులకుకల్తీపురుగుమందులు కూడా





రావచ్చన్నారు. ఈ సమావేశంలో మాట్లాడిన వారిలో గూడూరు నియోజకవర్గ ఇన్చార్జి వీరేంద్ర వర్మ, ఉప్పల ప్రసాద్ గౌడ్, రమణారెడ్డి, పాముల సురేంద్ర, రేష్మ,సాయిరెడ్డితదితరులున్నారు ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు సంపత్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో స్థానిక సర్పంచి ఈశ్వర్ రెడ్డి కోదండరామిరెడ్డి మధుసూదన్ రెడ్డి రమణారెడ్డి శశి రెడ్డి వెంకు రెడ్డి జడ్పిటిసి కోటయ్య సర్పంచ్ ఈశ్వర్ రెడ్డి పలువురు నాయకులు కార్యకర్తలు వందలాదిగా పాల్గొన్నారు.

# డిఏ ప్రకటనపై హర్షం

సదుం గరుడ ధాత్రి అక్టోబర్ 19



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఒక డిఏ ప్రకటించడ%శీ% పట్ల చిత్తూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పచ్చార్ల సుధాకర్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సరిగ్గా లేనప్పటికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్యోగుల పక్షపాతి కాబట్టి డిఏ ని ప్రకటించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా డి ఏ బకాయిలను కూడా విడుదల చేస్తామని చెప్పడం చాలా సంతోషదాయకమని అన్నారు. మిగిలిన ఉద్యోగుల సమస్యలైనా హెల్త్ కార్డుల విషయము,ప్రసూతి సెలవుల విషయం, సరెండర్ లీవులు,అదేవిధంగా 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని చెప్పడం, యాప్ ల భారం తగ్గిస్తామని చెప్పడం చాలా సంతోషకరమన్నారు. గత ప్రభుత్వం కనీసం ఉద్యోగ సంఘాలను దగ్గరికి కూడా రానీయకుండా వ్యవహరించిందని కానీ నేడు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా ఉద్యోగ సంఘాల నాయకులతో చర్చలు జరపడం శుభ పరిణామం అన్నారు. అదేవిధంగా ఉద్యోగులకు ఇంకా రావాల్సిన మూడు డిఏలను త్వరగా ఇవ్వాలని, పిఆర్సి కమిటీని వెంటనే నియమించి నివేదిక వచ్చే లోపు మధ్యంతర భృతిని ప్రకటించాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడిచేటి మురళి పార్థివ దేహానికి నివాళులర్పించిన...-తలపా దామోదరం రెడ్డి



శ్రీకాళహస్తి అక్టోబర్ 19 (గరుడ దాత్రీ న్యూస్): కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడిచేటి మురళి మరణ వార్త విన్న వెంటనే వారి పార్థివ దేహం వద్దకు చేరుకుని మృతుడు పార్థివ దేహానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు,ఈ నివాళులర్పించిన వారిలో తిరుపతి జిల్లా యువజన అధ్యక్షులు సీతారాం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం - AGTUPSS

తిరుపతి, అక్టోబర్ 20 ( గరుడ ధాత్రి న్యూస్) :
దీపావళి కానుకగా దీపావళికి ముందే ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వంతో సమావేశం ఏర్పాటు చేయాలని పట్టుబట్టి, ఆ సమావేశాన్ని సాధించ గలిగిన ఏపీ జేఏసీ అధ్యక్షులు విద్యాసాగర్,ప్రధాన కార్యదర్శి డి.వి. రమణకు అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ ల సంఘాల తరపున అభినందనలు తెలపడమైనది.ఈ సందర్భంగా ఆదివారం అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకాటి హరికృష్ణ ఓ ప్రకటన విడుదల చేశారు.
-నవంబర్ నెల నుంచి ఒక డి.ఏ. (3.640) ను విడుదల చేయడం,
-60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందు కు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం,
- ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్‌లపై వారం రోజులలో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల %ూ+ుఖూూ% నాయకులు హర్షం వ్యక్తం చేశారు.
-దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం,ముఖ్యమంత్రితో మరియు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో జరిగిన స్నేహపూర్వక మైన, గౌరవప్రదమైన,హుందాతన చర్చలు ు దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో జరగడం చాలా సంతోష దాయకమని అన్నారు.
-చైల్డ్ కేర్ లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగులలో ఆనందాన్ని నింపిందని అన్నారు.
-హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని ? 50,000 నుండి ? 1,00,000 కి పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్‌ను ? 2.00 లక్షల నుండి ? 5.00 లక్షల పైబడేలా పెంచడం,అలాగే ఆరోగ్యశ్రీ (%జుణూ%) విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడ%శీ%,ఇవన్నీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించాయన్నారు.
-పి.ఆర్సి కమిటీ ఏర్పాటు విషయంలోనూ,
-57వ మెమో ప్రకారం సుమారు 11,000 మంది ఉద్యోగులను ఓపిఎస్ (%ూూ%) పద్ధతిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడాన్ని కూడా %ూ+ుఖూూ% హర్షించింది. మిగిలిన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడమైనది.
-ఉద్యోగుల సమస్యల సాధనలో ఇది మొదటి అడుగుమాత్రమేనని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయాల నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్స్, గురుకుల పాఠశాలలో ప్రభుత్వ రంగ సంస్థల వయోపరిమితి 60 నుంచి 62 పెంచడం, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత మరియు ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయడం, మిగతా అన్ని అంశాల పరిష్కారం కోసం విద్యాసాగర్, రమణల నాయకత్వంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ మరియు ఏపీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని తెలపడమైనది.
ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్,పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, చీఫ్ సెక్రటరీ విజయానంద్,ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ పక్షాన ధన్యవాదాలు తెలిపింది



# ఉద్యోగుల డిమాండ్లపై సీఎం స్పందన హర్షణీయం

## -బద్వేల్ ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్

బద్వేలు గరుడ ధాత్రి ప్రతినిధి
దీపావళి కానుకగా నవంబర్ నెల నుంచి ఒక డిఏను విడుదల చేయడం, 60 రోజుల్లో హెల్త్ కార్డుల వ్యవస్థను సక్రమంగా నడిపించేందుకు కమిటీని ఏర్పాటు చేసి ఇన్సూరెన్స్ విధానాన్ని పరిశీలించాలని ఆదేశించడం, ఆర్టీసీ ఉద్యోగుల ప్రమోషన్లపై వారం రోజుల్లో ఉత్తర్వులు జారీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల ఏపీ ఎన్జీవోస్ ఏపీ జేఏసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.
దీపావళి పండుగకు ముందే ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించడం, ముఖ్యమంత్రితో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో జరిగిన స్నేహపూర్వకమైన, గౌరవప్రదమైన, హుందాతన చర్చలు ౧ దాదాపు ఐదు సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో జరగడం ౧ సంతోషదాయకమని వారు పేర్కొన్నారు.
చైల్డ్ కేర్ లీవ్‌పై ముఖ్యమంత్రి చేసిన ప్రకటన మహిళా ఉద్యోగుల్లో ఆనందాన్ని నింపిందని తెలిపారు.
హెల్త్ కార్డుల విషయంలో ప్యాకేజీ రేట్లు పెంచడం, జిల్లా ఆస్పత్రుల్లో చికిత్స పరిమితిని ?50,000 నుండి ?1,00,000కి పెంచడం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నేరుగా ట్రస్ట్ ఖాతాలో జమయ్యేలా చూడటం, వైద్య సేవల సీలింగ్‌ను ?2 లక్షల నుండి ?5 లక్షల పైబడేలా పెంచడం, అలాగే ఆరోగ్యశ్రీ విధానాన్ని ఇన్సూరెన్స్ మోడల్‌గా మార్చే అవకాశాలను పరిశీలించాలని కమిటీకి ఆదేశించడం ౧ ఇవన్నీ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, ముఖ్యంగా పెన్షనర్లలో ఆనందాన్ని కలిగించే నిర్ణయాలుగా పేర్కొన్నారు.ఉద్యోగ సంఘాలు, ఎన్జీవో హోమ్‌లను గతంలో మాదిరిగానే ప్రాపర్టీ టాక్స్ నుంచి మినహాయించడం, అలాగే చెల్లించవలసిన బకాయిలను రద్దు చేయడం కూడా హర్షణీయమని తెలిపారు.దీపావళికి ముందే ఉద్యోగ సంఘాల డిమాండ్లపై ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయాలని పట్టుబట్టి, ఆ సమావేశాన్ని సాధించగలిగిన ఏపీ జేఏసీ అధ్యక్షులు విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి శ్రీ డి.వి. రమణ ఉద్యోగ సంఘాల తరపున అభినందనలు తెలిపారు.పిఆర్సి కమిటీ ఏర్పాటు విషయంలోనూ, 57వ మెమో ప్రకారం సుమారు 11,000 మంది ఉద్యోగులను ఓపిఎస్ పద్ధతిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించడాన్ని కూడా జేఏసీ హర్షించింది. మిగిలిన సమస్యలన్నింటినీ దశలవారీగా పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.ఉద్యోగుల సమస్యల సాధనలో ఇది మొదటి అడుగు మాత్రమేనని, కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్, గ్రామ వార్డు సచివాలయాల నోషనల్ ఇంక్రిమెంట్లు ప్రమోషన్స్, గురుకుల పాఠశాలలో ప్రభుత్వ రంగ సంస్థల వయోపరిమితి 60 నుంచి 62 పెంచడం, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత



ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయడం, మిగతా అన్ని అంశాల పరిష్కారం కోసం విద్యాసాగర్, రమణల నాయకత్వంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ ఏపీ జేఏసీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ , పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చీఫ్ సెక్రటరీ శ్రీ కే. విజయానంద్ , ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు బద్వేల్ ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు టి. నరసింహారెడ్డి, కార్యదర్శి వి. శివరామిరెడ్డి కార్యవర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, విద్యాసాగర్ ప్రధాన కార్యదర్శి, డి. వి. రమణ,, కడప జిల్లా అధ్యక్షులు జేఏసీ ఛైర్మెన్, బి. శ్రీనివాసులు , కార్యదర్శి, నిత్యపూజయ్య, కార్యవర్గ సభ్యుల పక్షాన, బద్వేల్ తాలూకా జేఏసీ పక్షాన హృదయపూర్వక ధన్యవాదాలు,అభిన%శీ%దనలు తెలిపారు

# కాణిపాకం వరసిద్ధిని సేవలో పూతలపట్టు -ఎమ్మెల్యే మురళీమోహన్.





కాణిపాకం అక్టోబర్ 19(గరుడ దాత్రి న్యూస్)పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ 41 రోజుల పాటు అయ్యప్ప స్వామి వారి దీక్షను భక్తి శ్రద్ధలతో పూర్తి చేసి శబరిమల అయ్యప్ప స్వామి వారిని దర్శించుకున్నారు. అయ్యప్ప స్వామి వారి దర్శనంతరం తిరుగు ప్రయాణంలో కాణిపాకం ఆలయం వద్దకు చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కాణిపాకం పుష్కరిణిలో పుణ్య స్నానం ఆచరించి ఆలయంలో అయ్యప్ప స్వామి మాలను విరమణ చేశారు. కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ ఆశీర్వాదమండపంలో వేద పండితులువేదఆశీర్వాదం అందించగా,ఆలయ సూపర్డెంట్ వాసు. ప్రధాన అర్చకులు శేఖర్ స్వామి.పట్టు వస్త్రంతో సత్కరించారు.ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూఈయాత్రలోఆధ్యాత్మికఅనుభూతి అనిర్వచనీయం అని అన్నారు.పూతలపట్టు నియోజకవర్గం ప్రజలశ్రేయస్సు కోసం,నియోజకవర్గం అభివృద్ధి కోసం అయ్యప్ప స్వామి వారిని ప్రార్థించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ చైర్మన్ మనీ నాయుడు.ఐరాల.యాద మరి.మండలఅధ్యక్షులుగంగారపు హరిబాబు నాయుడు. మురార్జీ యాదవ్, ఎస్సై నరసింహులుఐరాల క్లస్టర్ ఇంఛార్జ్ మోహన్ నాయుడు, నాయకులువిజయేంద్రయాదవ్, పట్నం గోపి,హేమాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ముక్కంటిని సేవలో... తెలంగాణ మాజీ సీఎం కుమార్తె ఎమ్మెల్సీ కవిత,



శ్రీకాళహస్తి అక్టోబర్, 19 (గరుడ దాత్రీ న్యూస్): తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి విచ్చేసిన సందర్భంగా,ముందుగా శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డి తదితరులు దక్షిణ గోపురం వద్ద స్వాగతం పలికారు.అనంతరం ప్రత్యేక రాహు కేతు పూజ, స్వామి అమ్మవార్ల దర్శనం అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, పగడాల రాజు, కంటా ఉదయ్ కుమార్,ఏర్పేడు మండల ఇంచార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి, తొట్టంబేడు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం, మున్నా రాయల్, యువజన విభాగం అధ్యక్షుడు మునికృష్ణ రెడ్డి,ఏర్పేడు మండల అధ్యక్షుడు కూనాటి రమణయ్య యాదవ్,నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ పసల కృష్ణయ్య, తూకివాకం సర్పంచ్ ముని,శివకుమార్ యాదవ్, పులి రామచంద్ర,టైలర్స్ శ్రీను, సాగిరాభి, షర్మిల ఠాగూర్, పెరుమాల చౌదరి,అస్లాం,వెంకటేశ్వర్లు నాయుడు, ఫజల్,భాను,అప్పిని సుధాకర్,నారాయణ, జీవిక రెడ్డి,జై కృష్ణారెడ్డి,సతీష్,సూర్య,దినేష్, యాకూబ్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్లూరు మండలంలో జరిగిన దుర్ఘటన చాలా బాధించింది

## నిందితులకు కఠిన శిక్ష పడేలా పోలీస్ అధికారులకు ఆదేశాలు-మృతుని కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం

## మృతుని భార్యకు ఔట్సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తాం: ఎమ్మెల్యే ఇంటూరి

గుడ్లూరు,
ఇటీవల గుడ్లూరు మండలంలో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన తిరుమలశెట్టి లక్ష్మీనాయుడు కుటుంబాన్ని శుక్రవారం సాయంత్రం దారకానిపాడు గ్రామంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పరామర్శించారు.ఈ సందర్భంగా గుడ్లూరు మండలం దారకానిపాడు గ్రామంలో ఈ నెల 2వ తేదీన జరిగిన దుర్ఘటనకు పాల్పడిన నిందితుడిని తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షపడేలా చూడాలని పోలీస్ అధికారులను ఆ రోజునే ఆదేశించానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భార్గవ్, పవన్ లకు మెరుగైన వైద్యం అందించేలా చూస్తానని వారి కుటుంబాలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అదేవిధంగా ప్రాణాలు కోల్పోయిన తిరుమల శెట్టి లక్ష్మీనాయుడు భార్యకు ఏదైనా ఔట్సోర్సింగ్ ఉద్యోగాన్ని ఇచ్చి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ ఘటనకు కొంతమంది



రాజకీయ రంగు పులుముతున్నారని, నియోజకవర్గంలో శాంతి భద్రత విషయంలో రాజీ లేదని , తప్పు చేస్తే ఎంతటి వారికైనా శిక్ష తప్పదని తెలిపారు. రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం శాంతి భద్రత విషయంలో రాజీ లేకుండా పనిచేస్తున్నారని తెలిపారు..ఇప్పటికే ఈ కేసులో నిందితులైన కాకర్ల హరిచంద్ర ప్రసాద్, కాకర్ల మాధవరావు లను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించారని



వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని పోలీసు అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని కోటేశ్వరరావు, జనసేన నాయకులు గోకరాజు మదన్, అన్నంగి చలపతి, మూలగిరి శీను, కొణిదల శీను శిగా తిరుపాలు, వంశి మండలములోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ముఖ్య మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



బంగారుపాలెం గరుడ దాత్రి న్యూస్ అక్టోబర్ 19
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆదివారం పాలాభిషేకం జరిపారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు 3.640 (కరువు భత్యం) డి.ఏ. ను ప్రకటించిన సందర్భంగా నగరంలోని తపోవనం పాఠశాలలో చిత్తూరు జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి పాలాభిషేకం జరిపారు. కార్యక్రమంలో జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శి లు డాక్టర్ జయప్రకాష్ నాయుడు,చందనం రామయ్య, ఆర్థిక కార్యదర్శి బాబు రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు దేవకి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తర్లుపాడులో 'కోటి సంతకాల' ఉద్యమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

తర్లుపాడు
ప్రకాశం జిల్లా తర్లుపాడు మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఉధృతంగా జరిగింది. వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి అన్నా వెంకట రాంబాబు ఈ కార్యక్రమాన్ని తర్లుపాడు గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగామాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయడం వల్ల బడుగు, బలహీన వర్గాలు, పేద, మధ్యతరగతి ప్రజలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ అయితే, ప్రైవేటు వ్యక్తులు విపరీతంగా దోచుకునే ప్రమాదం ఉందని, తద్వారా పేదలకు వైద్యం భారంగా మారుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, ప్రజల నుంచి కోటి సంతకాలను సేకరించారు
ఈ నిరసన కార్యక్రమంలో తర్లుపాడు మండలఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి సుబ్బారెడ్డి,జడ్పిటీసి వెన్నా ఇందిరా హనుమారెడ్డి మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర వైసిపీ యూత్ సహాయకార్యదర్శి గాయం శ్రీనివాసరెడ్డి,తర్లుపాడు మండల వైసీపీ కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు,వైస్ ఎంపీపీ పుణ్యవతమ్మ తర్లుపాడు సర్పంచ్ పల్లెపోగు వరాలు, తర్లుపాడు ఎంపీటీసి వన్నెబోయిన అంకమ్మ మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అక్బర్ అలీ,మీర్జా పేట ఎంపీటీసీ దేవీ రెడ్డి పార్వతి రమేష్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కే అక్బర్ అలీమాజీ సొసైటీ చైర్మన్ ఎక్కంటీ రామిరెడ్డి, మాజీ సొసైటీచైర్మన్ కుందురు సత్యనారాయణ రెడ్డి మల్లారెడ్డి, వైసీపీ నాయకులు మంద కొండారెడ్డి, , మీర్జెపేట సర్పంచ్ దర్భసుల మీరయ్య,పోతలపాడు సర్పంచ్ గాయం



శ్రీనివాసరెడ్డి,కలజువ్వలపాడు సర్పంచ్ శిఖామణి, తర్లుపాడు వైస్ సర్పంచ్ వెన్నా సత్యనారాయణ రెడ్డి, , కలుజువ్వలపాడు ఎంపీటీసి య క్కంటి తిరుపతి రెడ్డి తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువే అమ్మాయికి ఆత్మవిశ్వాసం

కందుకూరు,
సిపిఐ నాయకులు కే వీరారెడ్డి సతీమణి కీర్తిశేషులు అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బాలికలకు ప్రోత్సాహక కార్యక్రమంను సిపిఐ నాయకులు కె.వీరారెడ్డి చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబులు పాల్గొని గత సంవత్సరం 10వ తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన షాజియాకు 5వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి 3000 రూపాయలతో పాటు పదవ తరగతి చదువుతున్న 170 మంది బాలికలకు ప్యాడ్లు, పెన్నులను అందజేశారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాల సిబ్బంది శ్రీ గాయత్రీ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు లను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బాలికలకు చదువే భవిష్యత్తు అని, దాంతో ఆత్మగౌరవం లభిస్తుందని ప్రతి ఒక్క చిన్నారి చదువుపై దృష్టి పెట్టి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చదువులో ఏవైనా తెలియని సమస్య మొదలైనప్పుడు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని సమస్య పరిష్కరించుకొని చదువుకోవాలన్నారు. చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే మీ తల్లిదండ్రులకు, చదువు నేర్పించిన గురువులకు మంచి గుర్తింపు వస్తుందని ఆయన అన్నారు. సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు కె. వీరారెడ్డి మాట్లాడుతూ తన సతీమణి కె అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా బాలికలలో చదువుపై శ్రద్ధ పెరిగేందుకు వారిలో ఉత్తేజం పెంచేందుకు ఆమె శృతిలో విద్యా ప్రోత్సాహం కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి వర్ధంతికి కొనసాగిస్తానని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం 10 వ తరగతిలో ఉత్తీర్ణతలు పొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు మాట్లాడుతూ సిపిఐ ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు కె వీరారెడ్డి భార్య అంజమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె స్మృతిలో విద్యా ప్రోత్సాహ కార్యక్రమం చేపట్టటం మంచి పరిణామమని ఆయన అన్నారు. బాలికలకు మనోధైర్యం చదివేనని చదువుకున్న ప్రతి ఒక్క బాలిక సమాజంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటుందని ఆయన అన్నారు. బాలురుల కంటే బాలికలే చదువులో ముందంజలో ఉన్నారని అలాంటి బాలికలలో ఉత్తేజాన్ని పెంచేందుకు విద్యా ప్రోత్సహ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. ఎటువంటి సందర్భంలోనైనా చదువును వెనక్కి వేయొద్దని ఎన్ని సమస్యలు వచ్చినా చదువుతో ముందుకు సాగాలని ఆయన ఆకర్షించారు. కే వీరారెడ్డి కుమార్తె ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ సంధ్య మాట్లాడుతూ బాలికలు శ్రద్ధతో చదువుకుంటే ఉన్నత స్థానానికి వస్తారని అందుకు ఉదాహరణ నా తండ్రి నాకు చెప్పించిన చదువుదారే నేను నేడు ఈ స్థానంలో ఉన్నానని ఆమె తెలిపారు. బాలిక స్థాయి నుండి యుక్త వయసు వచ్చే నాటికి మానసిక ఒత్తిళ్లు అనేకం వస్తాయని వాటిని యుక్త వయసు దాటిన తర్వాత సమాజ పరిస్థితులు మరిన్ని పరీక్షలు పెడుతుందని వాటిని ఎదుర్కోవటానికి మనోధైర్యంతో చదువుకొని ముందుకు సాగటమే పరిష్కారమని ఆమె అన్నారు. మా తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం చేపట్టడం జరుగుతుందని అది మేము బాలికలలో చదువుపై శ్రద్ధ పెరిగేందుకు మేము చేస్తున్న చిన్న ప్రయత్నమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.